## VISWAKARMA SANADHANA DHARMA TRUST

(RELIGIOUS TRUST)

Our ABVM Chariman And National General Secretary Dr.D Murugaselvam graced the Telungana Second anniversary function with this presents.



# తల్లిదండ్రుల విగ్రహాల వద్ద స్పీకర్ కన్నీరు

తల్లిదండ్రుల విగ్రహాలకు వందనం చేస్తున్న స్పీకర్ మధుసూదనాచారి

పరకాల(భూపాలపల్లి): ఉన్న ఊరు కన్న తల్లిలాంటిదని, తల్లిదండ్రులను మించిన దైవం లేదని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మంగళవారం పరకాలకు వచ్చిన స్పీకర్ మధుసూదనాచారి కార్యకర్తలతో కలిసి ద్విచక్రవాహనంపై తన స్వగ్రామం నర్సక్కపల్లికి వెళ్లారు. అక్కడ తన సొంత ఇంటిని, ఐదు ఎకరాల భూమిని సందర్శించారు. భూమి సాగు చేసేందుకు తమ పురాతన వ్యవసాయ బావిని పరిశీలించి దాని మరమ్మతుల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అనంతరం వారి అమ్మానాన్నల విగ్రహాల వద్దకు వెళ్లి కన్నీటితో వందనం చేశారు. గ్రామస్థుల యోగాక్షేమాలు తెలుసుకున్నారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు సిరికొండ శ్రీనివాసాచారి, పాడి ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

.